అకాల వర్షం.. రైతన్నకు నష్టం



మఠంపల్లి మండలంలోని భీల్యానాయక్‌తండా వద్ద నేలవాలిన వరిపొలం



హుజూర్‌నగర్ పరిధిలో..

మఠంపల్లి : మండలంలో రెండు రోజుల పాటు కురిసిన అకాల భారీ వర్షాలు, ఈదురు గాలులకు చేతికొచ్చే దశలో ఉన్న వరిపొలాలు నేలవాలాయి. బోడబండతండా, భీల్యానాయక్‌తండా, మామిడిచెట్టుతండా, కామంచికుంటతండా, వరదాపురం, దుబ్బతండాలో సుమారు 200 ఎకరాల బాడవ భూములలో సాగుచేసిన వరి పొలాలు నేల కొరిగాయి. అలాగే చెన్నాయిపాలెం, కిందితండా, మంచ్యాతండా, దుబ్బతండాల పరిధిలోని వాగుల లో విపరీతంగా వరదలు వచ్చి మరో 50 ఎకరాలు నీటమునిగాయి. పంట కోతకు వచ్చిన దశలో వరిపొలం నీటిలో, బురదలో పడితే మొలకవచ్చే ప్రమాదముందని దీంతో వ్యాపారులు, మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ముప్పుతిప్పలు పెడతారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక గిరిజనులు వేలాది రూపాయలు అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి సాగుచేసిన వరిపొలాలు నేలపై వాలిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిఏటా యాసంగి పొలాలు ప్రకృతి వైపరీత్యాలతో వర్షాలు పడి తీవ్రంగా నష్టపోతున్నామని చెబుతున్నారు. సామాన్య, పేద రైతులను ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో పంటనష్టం అంచనా వేయించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా తడిసిన వరిధాన్యాన్ని ఐకేపీ, మిల్లర్ల ద్వారా కొనుగోలు చేసేలా ముందస్తు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నారు.

దెబ్బతిన్న జొన్న, మిరప పంటలు

మేళ్లచెరువు : మండలంలో అకాల వర్షంతో వరి, జొన్న, మిరప పంటలు దెబ్బతిన్నాయి. కోత దశకు వచ్చిన వరి పంట నేలవాలింది. మిరప పంట కల్లాల్లో ఉండడంతో పంటలను కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. కోతకు వచ్చిన వరి భూమిపై పడిపోవడంతో పంట దెబ్బతిని నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మేళ్లచెరువులో నేలవాలిన జొన్న పంట

200 ఎకరాల్లో పంటనష్టం



కొమ్మబండతండాలో భూమిపై వాలిన పొలాలు

చిలుకూరు : మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నేలకొరిగాయి. బేతవోలు, చిలుకూరు, కొమ్మబండతండా, జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం తదితర గ్రామాల్లో 20 రోజుల్లో కోత కోసే వరి పొలాలు వర్షం ఈదురుగాలుల ప్రభావంతో నేలవాలడంతో రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రైతులకు పంటనష్టం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారుగా 200 ఎకరాల్లో పొలాలు నేలకొరిగినట్లు తెలిపారు.

హుజూర్‌నగర్ పరిధిలో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వరి పైరు దెబ్బతిన్నది. పట్టణ శివారులో చేతికి వచ్చే దశలో ఉన్న దాదాపు 80 ఎకరాల్లో వరిపంట నేల వాలింది. దీంతో తాము పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీరు మాదిరి అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కంకులు ఈని పాలు పోసుకునే దశలో కొన్ని, మరి కొన్ని గింజలు తయారయ్యాయని ఈ దశలో వర్షం కురవడంతో పంట పూర్తిగా చేతికి అందక నష్టపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి



అకాల వర్షాలకు వరద నీటిలో మునిగిపోయి తడిసిన వరిధాన్యాన్ని రైతులను ఇబ్బంది పెట్టకుండా ఐకేపీ, పీఏసీఎస్, మిల్లర్లు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అధికారులు ఉత్తర్వులు ఇవ్వాలి. గిరిజనులను ఆదుకునేందుకు ప్రభుత్వం చొరవ చూపాలి.

– బానోతు బాబునాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్, బోడబండతండా, మఠంపల్లి మండలం

అధికారులు పరిశీలించాలి



మండలంలోని పలు గిరిజనతండాల పరిధిలో రెండు రోజులుగా కురిసిన భారీవర్షాలు, ఈదురు గాలులకు బాడవ భూములలో సాగుచేసిన వరిపొలాలు ఎక్కువభాగం నేలవాలి నష్టం వాటిల్లింది. అధికారులు పరిశీలించి గిరిజనులను ఆదుకోవాలి.

– భోజ్యానాయక్, వార్డుసభ్యుడు, రైతు, భీల్యానాయక్‌తండా, మఠంపల్లి మండలం

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నడిగూడెం : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆయన స్వగ్రామం అయిన కరివిరాలలో బంగారు మైసమ్మ పండుగ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాల కవిత, ఎంపీటీసీ రణబోతు రమాదేవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు గద్దల పుల్లయ్య, పాతకొట్ల గోపి, సహకార సంఘం డైరెక్టర్ కమల్‌రెడ్డి, సైదులు, అస్సేన్, జిల్లా కోటయ్య, లింగయ్య, రమేష్, భక్తులు పాల్గొన్నారు.



కరివిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

'డబుల్' ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక

కోదాడ : పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో ప్రభుత్వం నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఆదివారం స్థానిక పెరిక హాస్టల్‌లో అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేశారు. కోదాడ ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ల సమక్షంలో పోలీస్ బందోబస్తు నడుమ డ్రా తీశారు. దరఖాస్తుదారులలో 1611 మందిని అర్హులుగా గుర్తించి, వారిని మాత్రమే డ్రా నిర్వహిస్తున్న ప్రదేశానికి అనుమతించారు. 560 ఇళ్లలో ఎస్సీలకు 60 శాతం ప్రకారం 336 ఇళ్లను కేటాయించారు. వీటిలో వికలాంగులకు 17 ఇళ్లను కేటాయించారు. ఇక ఎస్టీ సామాజిక వర్గానికి 10 శాతం కింద 56 ఇళ్లను, వీటిలో వికలాంగులకు 3 ఇళ్లను కేటాయించారు. మైనార్టీలకు 15 శాతం కింద 84 ఇళ్లను వీటిలో నాలుగు ఇళ్లను వికలాంగులకు కేటాయించారు. బీసీ ఇతర కులాలకు 15 శాతం కింద 84 ఇళ్లను వీటిలో 4 ఇళ్లను వికలాంగులకు కేటాయించారు. కాగా డ్రా అనంతరం ఇళ్లు రాని పలువురు ఎంపికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరగలేదని, కనీసం పట్టణంలోని కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని విపక్ష కౌన్సిలర్లు ఆరోపించారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ కిశోర్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



డ్రా తీస్తున్న అధికారులు



హాజరైన అర్హులు

మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి



ఇందిరా సెంటర్‌లో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి బాధ్యుడైన మంత్రి కేటీఆర్‌ని తక్షణమే బర్తరఫ్ చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పీసీసీ మాజీ సభ్యుడు సామల శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా సెంటర్‌లో నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించి అనంతరం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ కల్వకుంట్ల కుటుంబ కమీషన్‌గా మారిందని ఆరోపించారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో కేటీఆర్ పీఏ తిరుపతి పాత్ర ఉందని ఆరోపించారు. కేటీఆర్‌కు ఏమాత్రం విశ్వాసం ఉన్నా తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న కల్వకుంట్ల కుటుంబాన్ని నిరుద్యోగులు తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కె.శ్రవణ్‌కుమార్, టి.రాజానాయక్, కె.సంపత్‌రెడ్డి, నాయకులు కె.మహేష్, బి.గిరిబాబు, జె.మల్లయ్య, ఎస్.శివరాం, వై.వీరబాబు, జి.రాములు, సీహెచ్.వీరారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, వి.వీరారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వినయ్, బాలకృష్ణ, జగన్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌టీయూగా రిజిస్ట్రేషన్ మార్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

హుజూర్‌నగర్ : టీఆర్ఎస్‌కేవి అనుబంధ సంఘాలన్ని బీఆర్‌టీయూ (భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్)గా రిజిస్ట్రేషన్‌ను మార్చుకోవాలని ఆ సంఘం నియోజకవర్గ నాయకుడు పి.ఉపేందర్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అనుబంధ ట్రేడ్ యూనియన్ పేరు బీఆర్‌టీయూగా మార్చినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు టీఆర్ఎస్ కేవి అనుబంధ సంఘాలన్ని బీఆర్‌టీయూగా రిజిస్ట్రేషన్‌ను మార్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మల్లయ్య, రాంబాబు, నరేష్, దానయ్య, శ్రీదేవి, హేమలత, ఇబ్రహిం, ఎర్రయ్య, సైదులు, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, శ్రీను, వీరబాబు, రమేష్, జక్కన్న మల్లేష్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో పూజలు

గరిడేపల్లి : మండలంలోని ఎల్‌బీనగర్ గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో ఆదివారం 16వ రోజు సందర్భంగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఇరువంటి సత్యనారాయణ, కృష్ణశాస్త్రి వేదమంత్రోత్సవాల మధ్య గణపతి పూజ, పుణ్యావచనం, పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామ అర్చన, నైవేద్యం, నిరాజన మంత్రపుష్ప కార్యక్రమం తదితర పూజలు నిర్వహించారు. సర్పంచ్ సక్కుబాయమ్మ నారాయణరెడ్డి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

చైర్మన్‌గా ఎస్సీ నేతను నియమించాలి

కోదాడ : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీకాలం ముగిసి ఆరు నెలలు పూర్తయినప్పటికీ నూతన చైర్మన్‌ను నియమించకపోవడం అన్యాయమని వెంటనే నూతన చైర్మన్‌ను నియమించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీనివాస్ కోరారు. ఆదివారం కోదాడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ మార్కెట్ చైర్మన్ పదవిని తొలిసారిగా ఎస్సీలకు కేటాయించారని అందువల్లే కొత్త చైర్మన్‌ను నియమించకుండా వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎంతో మంది ఎస్సీ నాయకులకు ఏనాడు పదవులు రాలేదని తొలిసారి వచ్చిన అవకాశాన్ని వారికి దక్కకుండా అధికార పార్టీ నేతలు అడ్డుపడుతున్నారన్నారు. వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి నియోజకవర్గంలో అర్హులైన ఎస్సీ నేతను నియమించాలని లేనిపక్షంలో కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు కందుకూరి ఉపేందర్, చింతల రమేష్, సాలె రామారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీనివాస్

వైఎస్సార్‌టీపీతోనే రాజన్న రాజ్యం



అప్పన్నపేటలో మర్రి యశోదరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌టీపీలో చేరిన స్థానికులు

గరిడేపల్లి : వైఎస్సార్‌టీపీతోనే తెలంగాణాలో రాజన్న రాజ్యం సాధ్యమవుతుందని వైఎస్సార్‌టీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మర్రి యశోదరెడ్డి, మండల అధ్యక్షుడు కె.రాంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అప్పన్నపేటలో పలువురు వైఎస్సార్‌టీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజన్న రాజ్యం కోసం షర్మిల చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రణబోతు వెంకట్‌రెడ్డి, బొల్లెపల్లి వెంకటేశ్వర్లు, సైదులు, అనంతు పాపయ్య, రాయికింది యశోద, లచ్చయ్య, సైదులు, ఉపేందర్ గౌడ్, మర్రి రవీందర్‌రెడ్డి, కుసుమ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఐఎఫ్‌టీయూ మహాసభ కరపత్రం విడుదల



మహాసభ కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

గరిడేపల్లి : మండల కేంద్రంలో ఈనెల 23వ తేదీన నిర్వహించబోయే ఐఎఫ్‌టీయూ జిల్లా 3వ మహాసభ వాల్ పోస్టర్‌ను ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల సైదులు, మండల అధ్యక్షుడు గుంజ నర్సింహారావు ఆదివారం గరిడేపల్లిలో విడుదల చేసి మాట్లాడారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు మండారి డేవిడ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, జనార్దన్ హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరేష్, డి.నాగయ్య, తురుక శ్రీనివాస్, రాములు, లింగయ్య, అంజయ్య, కనకయ్య తదితరులున్నారు.

సర్వసభ్య సమావేశం నేటికి వాయిదా

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి కోరం పూర్తికానందున సోమవారానికి వాయిదా వేసినట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శాంతకుమారితో కలిసి ఎంపీపీ మాట్లాడారు. తదుపరి సమావేశం నేడు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు అబిద్‌బాబా, పీఏసీఎస్ చైర్మన్లు అన్నెం శౌరిరెడ్డి, కట్టా గోపాల్‌రావు, సూపరింటిండెంట్ నర్సిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

అక్రమ నిర్మాణంపై చర్యలేవీ..

● రోడ్డు స్థలంలో మెట్ల నిర్మాణం
● పట్టించుకోని అధికారులు

కోదాడ : కోదాడ పట్టణంలో సంవత్సరంన్నర క్రితం నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు స్థలంలో మెట్లను నిర్మించడంతో మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని కూల్చివేశారు. అయితే అదే ప్రదేశంలో ప్రస్తుతం మళ్లీ మెట్లను కడుతున్నారు. అయినా మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేంటంటే నిబంధనలు పాటించాలని అందరికి చెప్పే ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులే నిబంధనలను తుంగలో తొక్కి ఈ నిర్మాణ పనులు చేపట్టడంతో పట్టణ వాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో కూల్చివేసినా..

కోదాడ పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న ఎన్ఎస్‌పీ స్థలంలో కొంత భాగాన్ని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘం కార్యాలయానికి కేటాయించారు. దీనిలో వారు రెండు అంతస్తుల భవనాన్ని దాదాపు 10 సంవత్సరాల క్రితం నిర్మించుకున్నారు. దీనికి వెనుక వైపు మెట్లు కూడా ఉన్నాయి. జాతీయ రహదారి వైపు దుకాణాలను నిర్మించి అద్దెకు ఇస్తున్నారు. ఈ క్రమంలో సంవత్సరంన్నర క్రితం పైన ఉన్న దుకాణాలకు కూడా అద్దెలకు ఇవ్వాలని భావించిన ఉద్యోగ సంఘం నేతలు జాతీయ రహదారి వైపు రోడ్డు మీద మెట్లను నిర్మించారు. ఇది గమనించిన నాటి మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి వాటిని కూల్చివేశారు. కాగా అదే ప్రదేశంలో 10 రోజుల నుంచి తిరిగి రోడ్డు స్థలంలో భవనానికి మెట్ల నిర్మాణం చేస్తున్నారు. వెనుక వైపు మెట్లు ఉన్నప్పటికి వ్యాపార దృక్పథంతో నిబంధనలు ఉల్లంఘించి చేస్తున్న ఈ నిర్మాణాలను వెంటనే ఆపాలని పలువురు పట్టణవాసులు మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు.



రోడ్డు స్థలంలో మెట్లు కడుతున్న భవన యజమానులు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

టీఎన్‌జీఓ కార్యాలయం వద్ద గతంలో మున్సిపాలిటీ అధికారులు కూల్చివేసిన మెట్ల స్థానంలో తిరిగి మెట్లు నిర్మిస్తున్న విషయం మా దృష్టికి రాలేదు. మెట్లు నిర్మిస్తున్న ప్రదేశాన్ని వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం

– మహేశ్వరరెడ్డి, కోదాడ మున్సిపల్ కమిషనర్

మోదీని నిలువరించే నాయకుడు కేసీఆర్

● మంత్రి జగదీశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట: దుర్మార్గాలకు పాల్పడుతున్న మోదీని నిలువరించే నాయకుడు, దేశాన్ని రక్షించగల నాయకుడు కేసీఆర్ మాత్రమే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే శ్రీరామరక్ష అని ఆత్మీయ సమ్మేళనాలు.. నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్య పరిచేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజు రోజుకూ శృతిమించుతున్న బీజేపీ దుర్మార్గాలను ఎండగట్టి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని అందుకు కార్యకర్తలే ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కు లా లు, మతాల మధ్య విద్వేషాలు రగిల్చి చిచ్చు పెట్టాలని ప్రయత్నాలు చేసేందుకు కొందరు వస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

అర్వపల్లి : హిందూ ధర్మ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని తిరుపతికి చెందిన హిందూ ధర్మ ప్రచారకుడు శ్రీ రాధామనోహర్‌దాసు స్వామి కోరారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఆదివారం తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని సందర్శించి క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, భక్తులు పాల్గొన్నారు.

నేడు అక్షర ఉగాది వేడుకలు

సూర్యాపేట రూరల్ : అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో నక్షత్ర హాస్పిటల్స్ హైదరాబాద్, జేఎస్ ఆర్ సన్ సిటీ గ్రూప్ హైదరాబాద్, స్వశోధన్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సోమవారం జిల్లా కేంద్రంలోని జేవీవీ ఫంక్షన్ హాల్లో అక్షర ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. సంస్థ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మధ్యాహ్నం కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం, సాయంత్రం సూర్యాపేట జిల్లాకు చెందిన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామాల్లోని వృత్తుల వారు, కళాకారులు, సామాజిక రంగాల్లో నిష్ణాతులైన, విశేష సేవలు అందిస్తున్నవారికి అక్షర పురస్కారం అందించనున్నట్లు తెలిపారు. పురస్కార గ్రహీతలు కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. సంస్థ సభ్యులు ఉప్పు నాగయ్య, బత్తుల దామోదర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, తుంగతుర్తి జనార్దనాచారి, వీరాసింగ్, హనుమాచారి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమంతో పాటు ప్రభుత్వ పథకాలపై ఆదివారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవాసం కంచుగట్లగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట–పాట, మాటల ద్వారా కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు.

క్లుప్తంగా

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం స్థానిక కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యూత్, మహిళా, కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగం ఆవిష్కరిస్తున్న అర్చకులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శ్రీ కస్తూరి వెంకటేశ్వర కల్యాణ వేదికలో ఆదివారం శుభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని అర్చక సంఘం జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ, ప్రధాన కార్యదర్శి అన్నపట్ల ఫణికుమార్‌శర్మలు పాల్గొని మాట్లాడారు. సమాజంలో అర్చకుల పాత్ర గొప్పదన్నారు. ప్రభుత్వం అర్చకులకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో అర్చక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్యకు వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి, నర్సింగ్ ఆఫీసర్ కల్పన ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించి, తాము చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈమేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, జయంతి, దీప, విజయలక్ష్మి, పూజ, లత తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం వర్ధంతి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నడిగూడెం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, నాయకులు బీరవల్లి సుధాకర్‌రెడ్డి, మల్లెల వెంకన్న, అనంతుల కృష్ణయ్య, రెంటాల శ్రీను, పాల్గొన్నారు.

మెగా లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలి

గరిడేపల్లి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని మాదిగ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నందిపాటి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పొనుగోడులో జరిగిన మాదిగ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత బహుజన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రాజధానిలో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తే దళిత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దళిత మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సమితి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాతంగి, నాయకులు రమేష్, సత్యం, వెంకట్, నందిపాటి భిక్షం, వెంకన్న తదితరులు ఉన్నారు.

కామాటి లింగయ్యకు పలువురి నివాళి

నడిగూడెం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో కామాటిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన లంజపల్లి లింగయ్య మృతదేహానికి ఆదివారం స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, తిరుపతమ్మ, బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీను, వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు షేక్.రహీం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులకు వైఎస్సార్‌టీపీ నాయకుడు పందిరి లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5 వేలు, పిల్లుట్ల శ్రీను రూ.2 వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఎస్‌కే.నసీమా, టీఆర్ఎస్ నాయకులు గడ్డం మల్లేష్, ఎండీ.జలీల్, దున్నా నాగరాజు, బీఎస్పీ నాయకులు ఉపేందర్, పాతకొట్ల శ్రీనివాస్, ఎస్‌కే.లతీఫ్‌బాబు, తదితరులు ఉన్నారు.